క్లుప్తంగా

నేడు గాంధీసత్రం పాలకవర్గ ప్రమాణ స్వీకారం

తుని: దేవదాయ ధర్మదాయశాఖకు చెందిన తుని గాంధీసత్రం పాలకవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు మంగళవారం తెలిపారు. చైర్మన్‌గా అనిశెట్టి సూర్యచక్ర రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ వంగా గీత హాజరవుతారన్నారు.

నేడు వైఎస్సార్ పింఛను కానుక సంబరాలు

జగ్గంపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం పింఛను కానుక సంబరాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ బి.హరికృష్ణ తెలిపారు. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొంటారని తెలియజేశారు.

గోకవరం: మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను బుధవారం ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం స్థానిక దేవీచౌక్ ఆలయంలో అమ్మవారి అంతరాయం వెండి గోపురం ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ఆదిత్య సిబ్బంది

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థల విద్యార్థులు అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందినట్టు విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాకినాడ పీఆర్‌జీసీలో డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో జిల్లాస్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కె.దుర్గాప్రసాద్ 400 మీటర్ల పరుగు పందెం లాంగ్ జంప్‌లో ప్రథమస్థానంలో నిలవగా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన సాంతు ప్రథమస్థానంలో నిలిచినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎన్ సతీష్‌రెడ్డి, డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, కోచ్ జి.వి.ప్రతాప్ రెడ్డి, తదితరులు అభినందించారు.

ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా సత్తిబాబు



ప్రత్తిపాడు రూరల్: రాచపల్లి గ్రామానికి చెందిన ద్రాక్షారపు సత్తిబాబు మహాజన సోషల్ పార్టీ (ఎంఎస్పీ) ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా, కాకినాడ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ వల్లూరి సత్తిబాబు నుంచి నియామక ఉత్తర్వులు వచ్చినట్టు సత్తిబాబు తెలిపారు. కార్యక్రమంలో విష్షర్తి చిన్నిబాబు, ఉండ్ర చిన్నిబాబు, బూర రాఘవ, ఏడిద అప్పలరాజు, గంపల సింహాచలం, సంపతి సుబ్బయ్య ఎంఎస్పీ సభ్యులుగా నియమితులయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారిని స్థానిక వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, స్థానిక నేత ఒమ్మి రమణ అభినందనలు తెలియజేశారు.

బస్సు ప్రమాదంలో మహిళ మృతి



మృతురాలు బాగీర్తమ్మ

కోటనందూరు: బస్సు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై స్వామినాయుడు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. బొద్దవరం గ్రామానికి తుని మండలం మరువాడకు చెందిన ఇండియా ఫుడ్ ఎక్స్‌పోర్ట్స్(జీడిపిక్కల ఫ్యాక్టరీ) బస్సు కార్మికులను తీసుకెళ్లేందుకు రోజూ వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం గ్రామానికి వచ్చిన బస్సు రివర్స్ చేస్తుంటుండగా వెనుక ఉన్న ఎరిపల్లి బాగీర్తమ్మ(64)ను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మత్స్యకార కుటుంబానికి చెందిన మృతురాలిది అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రత్నాయమ్మపేట గ్రామమని సమాచారం.

రాజేష్‌ను పరామర్శించిన వరుపుల రాజా

ప్రత్తిపాడు రూరల్: ఉత్తరకంచిలో రాజమహేంద్రవరంలో దాడికి గురైన మహాసేన రాజేష్‌ను టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల రాజా మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహాసేనా రాజేష్‌పై జరిగిన దాడిని ఖండించి, దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు

- డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు
- లబ్ధిదారులకు కొత్త పింఛన్ల పంపిణీ
- గ్రామాల్లో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



జె.అన్నవరంలో సీఎం జగన్, ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

తుని రూరల్: రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు మంజూరు చేస్తున్నారని, పింఛన్లు తొలగించిందని ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్.అన్నవరం, ఎన్.సూరవరం, లోవకొత్తూరు తదితర గ్రామాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లు, స్వీట్లను ఆయా గ్రామాల నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎస్.అన్నవరంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కుసనం దొరబాబు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ సోమరాజు మాట్లాడుతూ అర్హులందరికీ ఈ ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి అర్హులకు సైతం పింఛన్లు మంజూరు చేయలేదన్నారు. మండలానికి 561 పింఛన్ల మంజూరు కాగా అందులో ఎస్.అన్నవరానికి 84 వచ్చాయన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా కృషికి అభినందనీయమన్నారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, ఎన్.సూరవరం సర్పంచ్ చింతంనీడి కృష్ణ, నాయకులు సకురు నాగేంద్ర నెహ్రూ, వంగలపూడి కాంతారావు, వంగలపూడి గోవిందుబాబు, కీర్తి రాఘవ, లంక కృపానందం, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈఏడాది పింఛను సొమ్ము పెంచడంతో పాటు నూతన పింఛన్లను అందజేశారు. పింఛన్ వారోత్సవాల్లో భాగంగా పార్టీ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్ల సమన్వయంతో పింఛన్లు పంపిణీ చేశారు. ఏలేశ్వరం 8వ వార్డులో పార్టీ కన్వీనర్ దేగల వెంకటరమణ, 9వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు అలమండ వీరరాఘవస్వామి, వాగు బలరామ్, పైల శ్రీధర్, గెద్దం కిరణ్, 10వ వార్డులో కోరాడప్రసాద్, పైల విజయ్ వలంటీర్లతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. తూర్పు లక్ష్మీపురంలో మాజీ సర్పంచ్ యిజనగిరి సత్యవతి, లింగంపర్తిలో సొసైటీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు పింఛన్లు అందజేశారు. జె.అన్నవరం గ్రామంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. సొసైటీ అధ్యక్షుడు కొండపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయం వద్ద సీఎం జగన్, ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాలారిసత్తిబాబు, ఉమ్మిడి వెంకటరమణ, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఎస్.అన్నవరంలో కొత్త పింఛన్లు అందజేస్తున్న నాయకులు



తొండంగిలో పింఛను అందజేస్తున్న వైస్ ఎంపీపీ

తొండంగి: తొండంగిలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, సర్పంచ్ సోమాల ప్రసాద్ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛను నగదు అందజేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారం పింఛను నగదును పెంచి ఇవ్వడం ఎంతో సంతోషమన్నారు. ఎన్నికలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చారన్నారు. అదేవిధంగా దానవాయిపేటలో జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలతాహరి, ఎ.కొత్తపల్లిలో సర్పంచ్ బెక్కం రాజా వరలక్ష్మి చంద్రగిరి వృద్ధులకు పింఛన్లు నగదు అందజేశారు. పలు గ్రామాల్లో పింఛన్ల నగదు పంపిణీ కొనసాగిందని ఎంపీడీఓ పసపులేటి సతీష్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు వాడ్రేవు చక్రవర్తి, రాజబాబు, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, ప్రసాద్ రెడ్డి గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, గ్రామ వలంటీర్లు, ఎంపీటీసీలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: మండల వ్యాప్తంగా మూడో రోజు మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. పోతులూరులో సర్పంచ్ బొండు రాంబాబు, వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్ పంచాది వీరబాబుల చేతుల మీదుగా పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల నుంచి రూ.2,500 నుంచి రూ.2,750 పింఛన్లను పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత నాగులాపల్లి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నాగులాపల్లి బాబ్జి, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, ఉపసర్పంచ్ బర్ల చక్రం తదితులు ఉన్నారు.

నవరత్నాలతో సంక్షేమ కాంతులు

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్
- రౌతులపూడిలో గడపగడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

రౌతులపూడి: ముఖ్యమంత్రి స్వీయ సంకల్పంతో ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన రౌతులపూడి-2 సచివాలయం పరిధిలో గొల్లపేట, వెలమపేట, కాపువీధిలో వైఎస్సార్ సీపీ మండల శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి గడచిన మూడేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించి, వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ కుల, మత, వర్గ బేధం లేకుండా పథకాలు అందిజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి రావాలని అందరూ ఆశీర్వదించాలని పర్వత కోరారు. ఎమ్మెల్యే సుమారు 410 ఇల్లు సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, వైస్ ఎంపీపీలు వాసిరెడ్డి లక్ష్మీభాస్కరబాబు, సూరెడ్డి తిరుమల సాయి, డీసీపీబీ డైరెక్టర్ పులి మధు, సర్పంచ్ కటారి అర్జునమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీను, సత్యనారాయణ, రాజేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు, ఎంపీడీఓ ఎం.గోవింద్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రచార ఆర్భాటానికి అమాయకులు బలి

శంఖవరం: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రచార ఆర్భాటానికి అమాయక ప్రజలు బలౌవుతున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన స్వగ్రామం శంఖవరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరులో టీడీపీ కానుకల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు, నెల్లూరులో ఎనిమిది మంది మృతి చెందడంపై పర్వత విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు చంద్రబాబు బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అన్నారు. చంద్రబాబు తన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరువుతున్నారని చూపించుకోవడానికి ఇరుకు సందుల్లో రోడ్డు షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారన్నారు. జరిగిన ఘోరాలకు బాబు వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, అతని నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

- సీఎం జగన్‌కు స్వాగతం



వైఎస్సార్ పింఛను కానుక లబ్ధిదారులను ముఖాముఖీగా కలిసేందుకు మంగళవారం రాజమహేంద్రవరం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

భూ-సర్వేతో సమస్యల పరిష్కారం



శిబిరాన్ని పరిశీలించిన రీ-సర్వేయర్ డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి

కిర్లంపూడి: జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా శాశ్వత భూ సమస్యలను పరిష్కారం లభిస్తోందని రీ-సర్వేయర్ డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రావణి అన్నారు. మంగళవారం జగపతినగరంలో ఏర్పాటు చేసిన భూ సర్వే శిబిరాన్ని ఆమె పరిశీలించారు. భూమి హద్దులు గుర్తింపులో వచ్చే పలు సమస్యలు సర్వే సిబ్బంది శ్రావణి దృష్టికి తీసుకువెళ్లగా, వారికి ఎదురయ్యే సమస్యలను ఆమె నివృత్తి చేశారు. ఆమె మాట్లాడుతూ జగపతినగరం పరిధిలో 99 శాతం భూమి హద్దులు గుర్తింపు దశ పూర్తయిందని, ప్రస్తుతం భూమి వ్యాలిడేషన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. వీఆర్ఓ దుర్గాభవానీ, సర్వేయర్ల ప్రసాద్, తులసి పలువురు సిబ్బంది ఉన్నారు.

సంక్షేమమే ఊపిరిగా జగన్ పాలన

- ఎంపీపీ లగుడు శ్రీనివాసు
- పల్లెల అభివృద్ధిపై గ్రామసభ



కోటనందూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసు

కోటనందూరు: అభివృద్ధి, సంక్షేమం ఊపిరిగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మంగళవారం సర్పంచ్ గర్సింగు శివలక్ష్మి అధ్యక్షతన స్థానిక సచివాలయం-1 పరిధిలో జరిగిన రాజీవ్‌గాంధీ పంచాయతీ శక్తికరణ్ అభియాన్(ఆర్జీపీఎస్ఏ) గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పల్లెలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆర్జీపీఎస్ఏ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి పల్లెలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. పెంచిన పింఛన్లను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంపీపీ శ్రీనివాసు ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. జగన్నాథపురంలో జరిగిన గ్రామ సభలో సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, కాకరాపల్లిలో వ్యవసాయ సలహామండలి జిల్లా అధ్యక్షుడు లంక ప్రసాద్, అల్లిపూడి గ్రామసభలో వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనరు చింతకాయల చినబాబు, ఈఓపీఆర్డీ జి.అరుణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. తుని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలగా వెంకట కృష్ణాజీ, సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు బొజ్జా రాజా నాగేశ్వరరావు, అప్పలరాజు, వి.శ్రీనివాస్, భ్రమరాంబ, వెంకటరమణ, చైతన్య పృథ్వీ పాల్గొన్నారు.

పూర్తవుతున్న ఖరీఫ్ మాసూళ్లు



ఎ.కొత్తపల్లిలో ధాన్యం ఎగబోస్తున్న కూలీలు

తొండంగి: ఖరీఫ్ వరి పంట ఒబ్బిడి పనులు పూర్తికావస్తున్నాయి. వ్యవసాయ బోర్లు, పీబీసీ పరిధిలో ఇప్పటికే పంట కోతలు పూర్తికావడంతో రబీ సాగుకు సన్నద్ధమవుతున్నారు. మెట్ట ప్రాంతమైన పంపా ఆయకట్టు, ఇతర ప్రాంతాల్లో వరికోత పనులు పూర్తయ్యాయి. వాతావరణం అనుకూలంగా ఉండడంతో పంట మాసూళ్ల పనులు జోరుగా సాగుతున్నాయి. పండిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏఓ ఎస్.నరసింహం తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది వచ్చినా తమను సంప్రదించాలన్నారు. మరో వారం రోజుల్లో ఖరీఫ్ పంట ఒబ్బిడి పనులు పూర్తికానున్నాయని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానం అందించడమే సీఎం లక్ష్యం



ప్రత్తిపాడు హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి

ప్రత్తిపాడు: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రత్తిపాడు జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంగళవారం బైజూస్ విద్యా కంటెంట్ ఉండే ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పాఠశాలలో 153 మంది విద్యార్థులకు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్‌తో కలిసి జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వి.రాజబాబు, హెచ్ఎం వై.అచ్చిరాజు, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రమణ, స్కూల్ కమిటి చైర్మన్ మేడిబోయిన పెదకాపు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటరత్నం, పార్టీ నాయకులు వీరబాబు, రాజబాబు, రెడ్డినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



తుని ఏరియా ఆసుపత్రిలో సావిత్రీబాయిపూలేకు నివాళులు అర్పిస్తున్న డాక్టర్లు, నర్సులు



జగ్గంపేటలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు



మహిళా ఉపాధ్యాయలను సన్మానించిన ట్రస్ట్ చైర్మన్, తదితరులు

తుని: స్థానిక పార్కు సెంటర్లో సావిత్రీబాయి పూలే జయంతిని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మహిళల కోసం ఆమె చేసిన పోరాటం ఎనలేనిదని బీసీ ఐక్యవేదిక ప్రతినిధి పక్కుర్తి గోవిందరావు అన్నారు. తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ ఐక్యవేదిక నాయకులు కర్రి వెంకటరమణ, నెల్లిపూడి బ్రహ్మాజీ, నేరెళ్ల సత్యనారాయణ, కరెళ్ల గణపతిరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.రాము, సీఐటీయూ నాయకులు ఎస్.శ్రీనివాస్, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: సావిత్రీబాయి పూలే జయంతిని స్థానిక సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు గొంప శివకుమార్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు శివకుమార్, నైదాన రఘు సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు.

ఈ సభలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సంఘాధ్యక్షుడు ఒమ్మి గంగరాజ్, ఉప సర్పంచ్ మదినే నూకరాజు, వివిధ బీసీ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సంక్షేమాధికారి జె.సాయి సూర్యలక్ష్మి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది కుమారి, సూర్యావతి, మంగ తదితరులు పాల్గొన్నారు. స్థానిక మినర్వా విద్యా సంస్థల ఆవరణలో మహిళా విద్యా ప్రదాత సావిత్రబాయి పూలే జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అకడమిక్ డైరెక్టర్ ఆర్వీ చౌదరి, హెచ్ఎం విజయలక్ష్మి, తదితరులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల క్యాంపస్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘనత సావిత్రీబాయి పూలేకే దక్కుతుందన్నారు. గొప్ప మానవతా వాది జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఎస్ రమాశ్రీ, రాధ, యరాజ్యలక్ష్మి, వానతి, డీన్ జేడి వెంకటేష్, గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

జగ్గంపేట: స్థానిక హైస్కూల్, జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాలలోని మహిళా ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం తుమ్మలపల్లి సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

తొండంగి: పెరుమాళ్లపురం డిగ్రీ కళాశాలలో మంగళవారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అరబిందో ఫార్మాఫౌండేషన్ ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు కలిసి 30 మందికి సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

సారా తయారీ వ్యక్తి అరెస్టు

గండేపల్లి: సారా తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు గండేపల్లి ఎస్సై వై.గణేష్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రంగంపేట మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన పాలేటి నరేష్ మండలంలోని రామేశంపేట గ్రామ శివారులో సారా తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు దాడి చేసి అతనిని అరెస్టు చేసి, పది లీటర్ల సారా, భారత్ గ్యాస్ బండ, స్టౌవ్ స్వాధీనం చేసుకున్నామన్నారు.100 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్టు తెలియజేశారు. అతనిని పెద్దాపురం కోర్టుకు తరలించినట్టు పేర్కొన్నారు.

జాబ్ కార్డుకు ఆధార్‌లింక్ తప్పనిసరి

కిర్లంపూడి: జాబ్ కార్డుకు ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయించుకోవాలి ఏపీఓ చిరంజీవిరావు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 19,466 మందికి జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. ఉపాధి కూలీలందరూ సంబంధిత ఫీల్డ్ అధికారి, స్థానిక సచివాలయాలకు వెళ్లి జాబ్ కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం చేయించుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



కోటనందూరు కార్యాలయంలో ఎంఈఓతో చర్చిస్తున్న సీఎంఓ నాగేశ్వరరావు

కోటనందూరు: మండలంలోని భీమవరపుకోట, బిళ్లనందూరు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సమగ్ర శిక్ష ఐఈ కో ఆర్డినేటర్, సీఎంఓ చామంతి నాగేశ్వరరావు తనిఖీ చేశారు. విద్యార్థుల రాత పుస్తకాలు తనిఖీ చేసి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. సిలబస్ సకాలంలో పూర్తి చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో అమలు జరుగుతున్న 'తర్ల' కార్యక్రమం, ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేసిన బైజూస్ కంటెట్ ట్యాబ్‌లను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పరిశీలించి నిబంధనలు పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కోటనందూరులో భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ చిన్నారులతో ముచ్చటించారు. వారితో ఆటలాడి ఉత్తేజ పరిచారు. పిల్లల సంఖ్య పెంచాలని ఐఈఆర్పీ రాంబాబుకు సూచించారు. అంతకు ముందు ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించి ఎంఈఓ శ్రీనివాస్, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. సీఆర్పీలు శేఖర్, బాబ్జీ, సీఎం సంపెగ మణీష్, మండల అకౌంటెంట్ లోవరాజు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకట్ పాల్గొన్నారు.

నేడు దేవీచౌక్ ఆలయం వెండి గోపురం ఆవిష్కరణ

గోకవరం: స్థానిక దేవీచౌక్ ఆలయంలోని అంతరాలయం వెండి గోపురం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు 45 కేజీల వెండితో రూ.30 లక్షలతో అమ్మవారి అంతరాలయానికి వెండి తాపడం చేయించారు. ఈ వెండి గోపురాన్ని ఉదయం ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలు ముఖ్యఅతిధులుగా హాజరవుతారన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి



పెదశంకర్లపూడిలో ర్యాలీ చేస్తున్న లిబరేషన్ కార్యకర్తలు

ప్రత్తిపాడు: సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పెద శంకర్లపూడి గ్రామంలో మంగళవారం లిబరేషన్ అనుబంధ సంస్థల కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, భారత దేశాన్ని కాపాడండి, ప్రధాని మోదీని గద్దె దించండంటూ వారు నినాదాలు చేశారు. ఈర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో జరిగిన ఈర్యాలీలో లిబరేషన్ నాయకులు ఎమ్మిల పోలు, కండెళ్ళ రాజు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.